## ప్రతిస్పందనలు

విద్యార్థి పేరు :- కె. సునీత

తరగతి :- 10వ తరగతి

రోల్ నెంబర్ :- 22

తేదీ :- 23/8/2016

మూల్యాంకన వివరాలు :-

| వార్తా శీర్షిక | వార్తా వివరాలు | వార్తా విశ్లేషణ | మొత్తం మార్కులు | గ్రేడు |
| --- | --- | --- | --- | --- |
| | | | | |

వార్తా శీర్షిక :- మాతాశిశు మరణాలను నియంత్రించాలి: కలెక్టర్

వార్తా వివరాలు :-

# మాతాశిశు మరణాలను నియంత్రించాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌కుమార్

**జిల్లా సచివాలయం(కాకినాడ), న్యూస్‌టుడే:** జిల్లాలో మాతా, శిశు మరణాలను కనిష్ఠ స్థాయికి నియంత్రించటానికి ప్రైవేటు వైద్యులు కూడా సామాజిక దృక్పథంతో తోడ్పాటును అందించాలని కలెక్టర్ అరుణ్‌కుమార్ కోరారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్(పీఎంఎస్ఎంఏ) కార్యక్రమం అమలుపై ప్రైవేటు గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, వైద్యుల సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. పీఎంఎస్ఎంఏ కార్యక్రమాన్ని ప్రతినెలా 9న నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణులకు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 9న జిల్లాలో 4వేల మందికిపైగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. వీరిలో హైరిస్క్‌లో ఉన్న గర్భిణులను గుర్తించి మందులు అందించినట్టు తెలిపారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ చంద్రయ్య, డీసీహెచ్ డాక్టర్ రమేశ్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్లేషణ :-

**మాతా శిశు మరణాలను నియంత్రించుట :-**

ఎందుకంటే చిన్నపిల్లలు తల్లులుగానే మారుతున్నారు. దానికి కారణం పిల్లలకు వయస్సు రాకుండా పెళ్లి చేయడం పెళ్లి చేసిన సంవత్సరం లోపల పుత్రి పుత్ర కాకుండా వారు గర్భం దాల్చడం వల్ల వారికి సరైన పౌష్టికాహారం అందడం లేదు అందువలనగా చిన్నపిల్లలు ఎక్కువగా మరణిస్తున్నారు. అందువలనగా గర్భం ధరించిన స్త్రీ ప్రతి నెలకి వైద్య పరీక్షలు జరిపించాలి. ఇప్పుడు వయస్సుకు వచ్చిన పిల్లలకు మాత్రమే పెళ్లి జరిపించాలి. అమ్మాయికి 18 సం॥ అబ్బాయికి 21 సం॥ నిండిన తరువాత వివాహం జరిగించాలి.

అప్పుడు మాతా శిశు మరణాలు అరికట్టబడతాయి. అప్పుడే మాతా శిశు మరణాలు జరగకుండా ఉంటాయి.



